GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణ దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout's, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY
క్రైమ్ THE మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
మంగళవారం 24-3-2026 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# చౌటుప్పల్ లో బాలుర వసతి గృహం ఏర్పాటు చేయాలి

- కలెక్టర్ కు వినతి పత్రం అందజేత
- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియ రాజు

**చౌటుప్పల్,మార్చి 23, క్రైమ్ మిర్రర్ :** యాదాద్రి జిల్లా,చౌటుప్పల్ పట్టణంలో వెనుకబడిన తరగతుల బాలుర వసతి గృహం ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియ రాజు అన్నారు. సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ప్రజావాణిలో చౌటుప్పల్ పట్టణంలో వెనుకబడిన తరగతుల బాలుర కళాశాల వసతి గృహం ఏర్పాటు చేయాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ మండల అధ్యక్షులు దాసరి ప్రకాష్ తో కలిసి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావుకు వినతిపత్రంను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియ రాజు మాట్లాడుతూ.. హైదరాబాద్ కు అతి దగ్గరలో ఉన్న చౌటుప్పల్ పట్టణంలో కళాశాల వసతి గృహం లేక విద్యార్థులు విద్యకు దూరమయ్యే పరిస్థితి ఉందని అన్నారు. చౌటుప్పల్ పట్టణంలో అనేక జూనియర్ కళాశాలలు ఉన్నాయని,మారుమూల గ్రామాల నుండి విద్యార్థులు రోజు 3000 నుండి 5000 మంది విద్యార్థులు చదువుకోవడానికి నిత్యం చౌటుప్పల్ పట్టణానికి వస్తుంటారని తెలిపారు. గ్రామాల నుండి సరైన బస్సు సౌకర్యం లేక విద్యార్థులు సమయానికి కళాశాలలకు చేరుకునే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కళాశాల వసతిగృహం ఉంటే దానిలో విద్యార్థులు చదువును అభ్యసించడం జరుగుతుందని,కావున ప్రభుత్వం వెంటనే స్పందించి చౌటుప్పల్ పట్టణంలో బాలుర కళాశాల వసతి గృహం ఏర్పాటు చేయాలని కోరుతూ కలెక్టర్ కు వినతిపత్రం అందజేయడం జరిగిందని తెలిపారు.



# పరిష్కారమా.... ప్రాణాలు పోవడమా...!

- కలెక్టర్ ఆఫీస్ ను ముట్టడించిన ఫ్యాబ్ సిటీ భూ నిర్వాసితులు
- ఇబ్రహీంపట్నం నుండి కలెక్టర్ రంగారెడ్డి కలెక్టర్ ఆఫీస్ వరకు పాదయాత్ర
- పాదయాత్రలో పాల్గొన్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ
- సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయాన్ని ముచ్చడించిన భూ నిర్వాసితులు
- త్వరలోనే భూ నిర్వాసితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చిన కలెక్టర్ నారాయణరెడ్డి

**మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్)**

రంగారెడ్డి జిల్లా. ఇబ్రహీంపట్నం,కందుకూరు, మహేశ్వరం, మండలాలలో భూములు కోల్పోయిన రైతుకులకు అండగా నిలబడి భూ పోరాటం చేస్తున్న సిపిఎం పార్టీ నాయకులు సోమవారం రంగారెడ్డి కలెక్టరేట్ కార్యాలయాన్ని ముట్టడించే కార్యక్రమాన్ని నిర్వహించారు. రామోజీ ఫిల్మ్ సిటీలో పేదలకు ఇచ్చిన ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, ఇండ్లు , పించ్చన్లు, ఉపాధి కూలీల సమస్యల పరిష్కారానికి ఇబ్రహీం పట్నం నుండి కలెక్టర్ కార్యాలయం వరకు పాదయాత్ర ను ప్రారంభించిన సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, జిల్లా కార్యదర్శి యాదయ్య..

మిగతా 2లో



# భగత్ సింగ్ ఆశయాలు యువత ముందుకు తీసుకెళ్లాలి: కె. రాజయ్య

- యువతలో భగత్ సింగ్ స్ఫూర్తి రగిలించాలి
- సిఐటియు ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహణ
- వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఇష్ట విద్యాసంస్థల చైర్మన్ కోటా కార్తీక్
- వైద్యం అందరికీ అందితేనే దేశానికి నిజమైన అభివృద్ధి
- స్వాతంత్ర్య వీరుల ఆశయాలు ఇంకా నెరవేరాల్సిందే
- పేదలకు విద్య, వైద్యం హక్కుగా అందాలి
- ఆర్థిక అసమానతలపై ఆందోళన వ్యక్తం చేసిన రాజయ్య
- యువత ఉద్యమాల్లోకి రావాల్సిన అవసరం ఉంది రాజయ్య

4లో

# శ్రీ రామనవమి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించాలి

**దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్.**

ఈనెల 27న జరగనున్న శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవం, 28న నిర్వహించనున్న మహా పట్టాభిషేకం కార్యక్రమాలను ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా అత్యంత ఘనంగా, విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ అంకిత్, సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయం నుండి జిల్లా స్థాయి అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆలయ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగుతోందని, ఇందులో భాగంగా ఈనెల 27వ తేదీన ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఆలయ అభివృద్ధి పనులకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించబడుతుందని తెలిపారు. భూమి పూజ కార్యక్రమానికి సంబంధించిన శిలాఫలకం ఏర్పాట్లు ఈనెల 25వ తేదీ నాటికి పూర్తి చేయాలని, ముఖ్యమంత్రి పర్యటన దృష్ట్యా పటిష్టమైన బందోబస్తు, ట్రాఫిక్, భద్రతా ఏర్పాట్లు చేయాలని సూచించారు. భూమి పూజ, శిలాఫలకం ఆవిష్కరణ కార్యక్రమాలకు ప్రత్యేక పాసులు జారీ చేసి, రద్దీ తగ్గించే విధంగా పరిమిత సంఖ్యలోనే వ్యక్తులను అనుమతించాలని ఆదేశించారు. దేవాలయ స్థానాచారులతో చర్చించి శాస్త్రోక్తంగా కార్యక్రమాలు నిర్వహించేందుకు నిమిషా-నిమిషం ప్రణాళిక రూపొందించాలని, ముఖ్యమంత్రి దైవ దర్శనం అనంతరం భూమి పూజ కార్యక్రమం పూర్తి చేసి, తదనంతరం మిథిలా స్టేడియంలో జరిగే కళ్యాణ మహోత్సవానికి హాజరయ్యేలా సమగ్ర ప్రణాళిక రూపొందించాలని అన్నారు. మిథిలా స్టేడియంలో పెద్ద సంఖ్యలో ప్రజాప్రతినిధులు, వివిఐపీలు, వీఐపీలు పాల్గొనే అవకాశం ఉన్నందున ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా సక్రమ ఏర్పాట్లు చేయాలని, వారికి ప్రత్యేక లైజనింగ్ అధికారులను నియమించాలని సూచించారు. కళ్యాణ



అనంతరం ముఖ్యమంత్రి, మంత్రులు, ఇతర ప్రముఖులకు లంచ్ ఏర్పాట్లు చేయాలని, కార్యక్రమం ముగిసిన తర్వాత పాత్రికేయుల సమావేశం నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు ముందస్తుగా సిద్ధం చేయాలని తెలిపారు. ప్రతి సంవత్సరం కళ్యాణం అనంతరం తలంబ్రాలు కోసం భక్తులు కల్యాణ మండపంపైకి రావడానికి ప్రయత్నించే పరిస్థితులు ఉండటం గమనించి, ఈసారి అలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. భద్రాచల శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం భూముల వివరాలు, దేవస్థానంలో ఉన్న సమస్యలు, భద్రాచలం పట్టణానికి సంబంధించిన కీలక అంశాలపై పూర్తి సమగ్ర సమాచారాన్ని సిద్ధంగా ఉంచాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ శ్రీరామనవమి, మహా పట్టాభిషేకం, ఆలయ అభివృద్ధి పనుల భూమి పూజ కార్యక్రమాలు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించబడే కార్యక్రమాలు కావున అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తు ప్రణాళికతో పనిచేస్తున్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటన దృష్ట్యా భద్రత, ట్రాఫిక్, పారిశుద్ధ్యం, తాగునీరు, వైద్య సదుపాయాలు వంటి అన్ని అంశాల్లో ఎటువంటి లోటుపాట్లు లేకుండా సమగ్ర ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలు కల్పించడంపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. మిథిలా స్టేడియం మరియు ఆలయ పరిసర ప్రాంతాల్లో జనసమ్మర్ధాన్ని దృష్టిలో ఉంచుకుని బారికేడింగ్, క్యూలైన్లు, ప్రత్యేక ప్రవేశ-నిష్క్రమణ మార్గాలు ఏర్పాటు చేస్తున్నామని, పోలీసు శాఖతో సమన్వయంతో పటిష్టమైన బందోబస్తు చర్యలు చేపడుతున్నామని వివరించారు.

## భగత్ సింగ్ 95వ వర్ధంతి పురస్కరించుకొని రెవల్యూషన్ సంఘం అధ్వర్యంలో వీరులకు ఘన నివాళులు

**మందమర్రి టౌన్ మార్చి 23 క్రైమ్ మిర్రర్:** మందమర్రి భగత్ సింగ్ రెవల్యూషన్ స్వచ్ఛంద సంఘం ఆధ్వర్యంలో సోమవారం భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 95వ వర్ధంతి పురస్కరించుకొని వీరులకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రెవల్యూషన్ సంఘం అధ్యక్షుడు ఎండి అక్బర్ ఖాన్, వ్యవస్థాపకులు అనిల్ భగత్, పట్టణ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గండ్ల సంజీవ్ కుమార్, ప్రధాన కార్యదర్శి కడారీ శ్రీధర్ లు కలిసి త్యాగ ధనులు రాంప్రసాద్ బిస్మిల్, అష్ఫాఖుల్లా ఖాన్, రాజేంద్ర లాహిరి, చంద్రశేఖర్ అజాద్, ఠాకూర్ రోషన్ సింగ్, సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్, సీనియర్ జర్నలిస్ట్ ఎండి మునీర్ ల చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గండ్ల సంజీవ్ కుమార్, ప్రధాన కార్యదర్శి కడారీ శ్రీధర్ లు మాట్లాడుతూ మందమర్రి పట్టణానికి చెందిన భగత్ సింగ్ రెవల్యూషన్ స్వచ్ఛంద సంఘం దశాబ్దనర కాలంగా అన్నదానం, మెగా రక్తదాన శిబిరాలు, అత్యవసర సమయంలో రక్తదానం, వైద్య శిబిరాలు, అనాథ మృతదేహాలకు అంతక్రియలు, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు 50000కు పైగా నోట్ పుస్తకాలు, పదోవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్, మండుటెండలు బాటసారిల కోసం చలివేంద్రాలు, మజ్జిగ పంపిణీ, విదేశీ ప్రతినిధులతో ఇంజినీరింగ్ విద్యార్థులకు అవగాహన సదస్సులు, తెలంగాణ ఉద్యమంలో క్రియాశీల పాత్ర, ఓటు హక్కు పై 5లక్షల కరపత్రాల పంపిణీ, సామాజిక స్పృహతో సామాజిక సమస్యల పై స్పందిస్తూ అందరి హృదయాలను గెలుచుకున్నారని అన్నారు. అక్బర్ అనిల్ కలిసి భగత్ సింగ్ రెవల్యూషన్ సంఘం ఏర్పాటు చేసి నిర్వహించిన అనేక సేవా కార్యక్రమాలకు గాను ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో కలెక్టర్లు, మంత్రులు, ఎస్పీ ల చేతుల మీదుగా ఉత్తమ స్వచ్ఛంద సంస్థగా, ఉత్తమ స్వచ్ఛంద సేవకులుగా 25కు పైగా ఈ ప్రాంతానికి అవార్డులు రావడం జరిగింది అంటే ఎంతో గొప్ప విషయం అన్నారు. అనంతరం అనిల్ భగత్, అక్బర్ ఖాన్ మాట్లాడుతూ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లు అంటే పోరాట స్ఫూర్తి అని అన్నారు. దేశం కోసం బలిదానం చేసిన వీరుల త్యాగం మరువలేనిది అని అన్నారు. భారత్ ప్రజానికానికి త్యాగమూర్తులు ఇచ్చిన సందేశం విప్లవం అంటే బాంబులు తుపాకులు మాత్రమే కాదని విప్లవం అంటే మార్పు అని, విప్లవం అంటే అణచివేతలు, అక్రమాలను ప్రశ్నించడం అని అన్నారు.



## పుల్లూరి లక్ష్మణ్ కి శుభాకాంక్షలు తెలిపిన యూత్ కాంగ్రెస్ నాయకులు

**మందమర్రి టౌన్ మార్చి 23 క్రైమ్ మిర్రర్:** మంచిర్యాల జిల్లా డిసిసి ప్రధాన కార్యదర్శిగా నియమితులైన పుల్లూరి లక్ష్మణ్ ని మందమర్రి కాంగ్రెస్ పార్టీ మండల యువజన వైస్ ప్రెసిడెంట్ మాయ తిరుపతి, యూత్ కాంగ్రెస్ నాయకులు ఆధ్వర్యంలో సోమవారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సన్మానించిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు చెన్నూరు అసెంబ్లీ జనరల్ సెక్రెటరీ నిరటి వెంకటేష్. మందమర్రి మండలం సెక్రెటరీ సయ్యద్ సహజ్, మూడరపు శేఖర్, చిప్పకుర్తి శశిధర్,ధనక్, సూరజ్,రాజేష్,గజల నరేష్ ,రామసాని సురేందర్,చలుమల మహేష్,పెద్ద అక్షయ్, జక్కుల తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# పరిష్కారమా.... ప్రాణాలు పోవడమా...!

ఈ సందర్భంగా సీపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదలకు ఇచినహామీలు హామలు చెయ్యాలని రామోజీ ఫిల్మ్ సిటీలో పేదలకు ఇచ్చిన ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, ఉపాధి హామీ పథకం పాటిస్తంగా అమలు చేయాలని , యాచారం, మంచాల మండలం లో పేదలకు ఇచ్చిన భూములను ఈ ప్రభుత్వం లాక్కునే ప్రయత్నాలు చేస్తుందని జాన్ వెస్లీ ప్రభుత్వం పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.. ఎన్నో ఏండ్లుగా సాగుచేస్తున్న రావిరాల, జన్నాయి గూడ రైతులు ఫ్యాబ్ సిటీ రైతుల భూములకు పట్టాలు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు.. యూపీఏ ప్రభుత్వం హయాంలో వామపక్ష పార్టీలు కోట్లడి తెచ్చుకున్న ఉపాధి హామీ పథకం నీ తొలగించాలని ప్రభుత్వం చూస్తుందని , ఉపాధి కూలీలు పెండింగ్ బిల్లు లు వెంటనే విడుదల చెయ్యాలని డిమాండ్ చేశారు.. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి ప్రజల సమస్యలను పరిష్కారం చెయ్యాలని డిమాండ్ చేశారు. లేని యెడల రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమమని ఉదృతం చేస్తామని హెచ్చరించారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి కి భూ నిర్వాసితులకు న్యాయం చేయాలని కోరగా త్వరలోనే భు నిర్వాసితులకు న్యాయం చేకూరుస్తానని తెలిపారన్నారు.



# కొత్తపేట డివిజన్లో బిజెపి నేతల ముందస్తు అరెస్టులు

- ఖండించిన డివిజన్ బిజెపి అధ్యక్షులు మంచి రాజేష్ కుమార్




**ఎల్బీనగర్ మార్చ్ 23 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:**బీజేపీ రాష్ట్ర పిలుపు మేరకు నిర్వహించిన అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం సందర్భంగా, పోలీసులు పెద్ద ఎత్తున నిరసనలను అడ్డుకునేందుకు ముందస్తు అరెస్టులు చేపట్టారు. బిజెపి అధ్యక్షులు మంచి రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో చలో అసెంబ్లీ కార్యక్రమం నేపథ్యంలో కొత్తపేట డివిజన్ బీజేపీ నాయకులను, కార్యకర్తలను పోలీసులు ముందస్తు అరెస్టులు చేశారు. ఈ ఘటనపై బీజేపీ నాయకులు స్పందిస్తూ, ప్రజాస్వామ్య హక్కులను అణచివేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని విమర్శించారు. ఇలాంటి చర్యలు ప్రజల స్వరాన్ని అణచలేవని, భవిష్యత్తులో మరింత బలంగా పోరాటం కొనసాగిస్తామని కొత్తపేట డివిజన్ బిజెపి అధ్యక్షులు మంచి రాజేష్ కుమార్ తెలిపారు. అరెస్ట్ అయిన వారిలో బిజెపి డివిజన్ అధ్యక్షులు మంచి రాజేష్ కుమార్, జిల్లా నాయకులు వగ్గుల సుందర్ నారాయణ, జంగారెడ్డి, కాసర్ల వెంకట్ రెడ్డి, కొత్త తిరుమల, ప్రధాన కార్యదర్శి గట్టు మహేష్ కుమార్, బీజేవైఎం నాయకులు కొమ్ము శివ,శరణ్ తదితరులను అరెస్టు చేసి చైతన్యపురి పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది.

## గోపనపల్లిలో అక్రమ నీటి తరలింపు...

**తీవ్ర తాగునీటి సంక్షోభం, ఎమ్మార్వోకు గ్రామస్థుల ఫిర్యాదు...**

**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :** శేరిలింగంపల్లి మండలం పరిధిలోని గోపనపల్లి గ్రామంలో భూగర్భ జలాల అక్రమ వినియోగం, ట్యాంకర్ల ద్వారా నీటి తరలింపుల కారణంగా తీవ్ర తాగునీటి సంక్షోభం నెలకొంది. ఏళ్ల తరబడి కొనసాగుతున్న ఈ సమస్యపై గ్రామస్థులు పలుమార్లు అభ్యంతరం వ్యక్తం చేసినప్పటికీ పరిస్థితి మరింత విషమించిందని తెలిపారు. గ్రామ పరిధిలో పెద్దఎత్తున బోర్లు ఏర్పాటు చేసి ట్యాంకర్ల ద్వారా నీటిని వాణిజ్య అవసరాల కోసం తరలిస్తున్నట్లు పేర్కొన్నారు. దీని ప్రభావంతో భూగర్భ జల మట్టాలు గణనీయంగా పడిపోయి బోర్లు ఎండిపోయాయి. ప్రస్తుతం 1200 నుంచి 2000 ఫీట్లు బోర్లు వేసినా నీరు అందని పరిస్థితి నెలకొంది. ఫలితంగా గ్రామ ప్రజలు రోజువారీ అవసరాలకు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యపై గతంలో పలుమార్లు గ్రామస్థులు ట్యాంకర్లను అడ్డుకుని నిరసనలు వ్యక్తం చేసినప్పటికీ తాత్కాలిక చర్యలకే పరిమితమైందని పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితిపై సోమవారం (23-03-2026) గోపనపల్లి గ్రామస్థులు శేరిలింగంపల్లి ఎమ్మార్వో ( డిప్యూటీ కలెక్టర్) మహిపాల్ రెడ్డిని కలిసి ఫిర్యాదు చేసి అక్రమ నీటి తరలింపును అరికట్టడంతో పాటు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. దీనిపై స్పందించిన ఎమ్మార్వో మహిపాల్ రెడ్డి విచారణ జరిపి పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు రాజు నాయక్, మూలగిరి శ్రీనివాస్, సురేందర్, శివకుమార్, వేణు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# భగత్ సింగ్ ఆశయాలు యువత ముందుకు తీసుకెళ్లాలి: కె. రాజయ్య

- యువతలో భగత్ సింగ్ స్ఫూర్తి రగిలించాలి
- సిఐటియు ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహణ
- వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఇష్ట విద్యాసంస్థల చైర్మన్ కోటా కార్తీక్
- వైద్యం అందరికీ అందితేనే దేశానికి నిజమైన అభివృద్ధి
- స్వాతంత్ర్య వీరుల ఆశయాలు ఇంకా నెరవేరాల్సిందే
- పేదలకు విద్య, వైద్యం హక్కుగా అందాలి
- ఆర్థిక అసమానతలపై ఆందోళన వ్యక్తం చేసిన రాజయ్య
- యువత ఉద్యమాల్లోకి రావాల్సిన అవసరం ఉంది రాజయ్య

**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మార్చి 23:** సిఐటియు ఆధ్వర్యంలో పటాన్‌చెరులోని శ్రామిక భవన్‌లో మేధా హాస్పిటల్ సహకారంతో ఉచిత వైద్య శిబిరం ఘనంగా నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని ఇష్ట విద్యాసంస్థల చైర్మన్ కోటా కార్తీక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కోటా కార్తీక్ మాట్లాడుతూ... స్వాతంత్ర్య సమరయోధుడు భగత్ సింగ్ ఆశయాలను యువతి, యువకులు ఆదర్శంగా తీసుకుని ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. చిన్న వయసులోనే దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహానుభావుడిగా ఆయనను గుర్తు చేసుకున్నారు. స్వాతంత్ర్యం కోసం పోరాడిన వేలాది మంది వీరుల ఆశయాలు ఇంకా పూర్తిగా నెరవేరలేదని, ప్రజల సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కారం కావాల్సిన అవసరం ఉందని తెలిపారు. దేశంలో ఆర్థిక అసమానతలు రోజురోజుకూ పెరుగుతున్నాయని, పెట్టుబడిదారులు మరింత బలపడుతుండగా పేదలు మరింత వెనుకబడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. స్వాతంత్ర్య ఫలాలు సమాజంలోని ప్రతి వర్గానికీ సమానంగా అందే వరకు యువత ఉద్యమాల్లో భాగస్వాములు కావాలని సూచించారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు కె. రాజయ్య మాట్లాడుతూ... విద్య మరియు వైద్యం వంటి మౌలిక హక్కులు ప్రతి పౌరుడికి అందాలని, ప్రజల



ఆరోగ్యం మెరుగుపడితేనే దేశ అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి పాలకులు కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. యువత ఉద్యమాల్లోకి రావాల్సిన అవసరం ఉందని రాజయ్య పిలుపునిచ్చారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ పెంటయ్యతో పాటు వైద్య బృందం ప్రజలకు సేవలు అందించారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మాణిక్యం నాగేశ్వరరావు, అర్జున్, సురేష్, రామకృష్ణ, సిఐటియు నాయకులు, మేధా హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దేశ నిర్మాణంలో యువత పాత్ర కీలకం

- నేలకొండపల్లి ఎంపీడీవో ఎం యర్రయ్య
- ముగిసిన ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో):**దేశ నిర్మాణంలో యువత పాత్ర ఎంతో కీలకమని నేలకొండపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి యం యర్రయ్య అన్నారు. మండలంలోని గువ్వలగూడెం గ్రామంలో నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఏడు రోజులుగా నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరం సోమవారం ముగిసింది. ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీడీవో మాట్లాడుతూ మంచి సమాజ నిర్మాణంలో సేవాగుణం ఎంతో గొప్పదని ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని అలవర్చుకోవాలని తెలిపారు. అన్ని దానాలలో విద్యా దానం సమాజానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. జీవితంలో మనతో పాటు పక్కవారి సమస్యలను కూడా అర్థం చేసుకొని సహాయం చేయాలని అన్నారు. సమాజంలో పేదలకు, బలహీన వర్గాలకు సేవ చేయడానికి ముందు ఉండాలన్నారు. తన విద్యార్థి దశనాటి నల్గొండ ఎన్జీ కాలేజ్ ఎన్ఎస్ఎస్ సేవలను గుర్తు చేశారు. గౌరవ అతిథిగా హాజరైన నేలకొండపల్లి తహశీల్దార్ వి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో విస్తృతంగా పాల్గొనాలన్నారు. సోషల్ మీడియా, వాట్సాప్ లో కాకుండా సామాజిక సేవలో భాగస్వామ్యం కావాలన్నారు. విశిష్ట అతిథిగా హాజరైన నేలకొండపల్లి పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ పి సంతోష్ మాట్లాడుతూ యువత నేడు స్మార్ట్ ఫోన్లో రీల్స్ మోజులో పడి విలువైన చదువును అశ్రద్ధ చేస్తూ, తమ కెరీర్ను కోల్పోతున్నారన్నారు. ప్రమాదాలు జరిగినప్పుడు అత్యంత బాధ్యతయుతంగా వ్యవహరించాలన్నారు. తమ తల్లిదండ్రులు కష్టపడి పనిచేస్తేనే విద్యార్థులు చదువుకుంటున్నారని గుర్తుచేశారు. విద్యార్థులు మొబైల్ ఫోన్లను అధికంగా వాడడం, మోటారు బైకులను అతివేగంగా నడపడం, మత్తు పదార్థాల జోలికి వెళ్ళకూడదన్నారు. విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలంటే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పోలీస్ వారు చెప్పినట్లు వినాలన్నారు. మనం ఏ వృత్తిలో స్థిరపడాలన్నా ఉపాధ్యాయ వృత్తిని గౌరవించాలన్నారు. అదేవిధంగా







విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఎదగాలన్నారు. క్రమశిక్షణ లేని ఎదుగుదల ఎక్కువ కాలం నిలువదన్నారు. గువ్వలగూడెం గ్రామ సర్పంచ్ రావెళ్ల జ్యోతి మాట్లాడుతూ వారం రోజుల పాటు గ్రామంలో ఎన్ఎస్ఎస్ శిబిరం నిర్వహించడం ఆనందదాయకమన్నారు. నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్ మాట్లాడుతూ మార్చి 23 భగత్ సింగ్, సుఖ్ దేవ్, రాజ్ గురులను బ్రిటిష్ ప్రభుత్వం ఉరి తీసిన రోజన్నారు. విద్యార్థులు వారి త్యాగాలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. విద్యార్థుల ఐక్యతతో దేశాన్ని రక్షించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఆలేటి పరంజ్యోతి, వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి వెంకటేశ్వర్‌రెడ్డి, కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాసరావు, గువ్వలగూడెం గ్రామ పంచాయతీ సెక్రటరీ హరికృష్ణ, కళాశాల అధ్యాపక బృందం, అధ్యాపకేతర బృందం, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సహకార సంస్థ తో ఎం.ఓ.యు.

- కళాశాల ప్రిన్సిపాల్ డా.మొహ్మద్ జాకిరుల్లా



**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో):** ఖమ్మం జిల్లా సహకార సంస్థతో స్థానిక ఎస్ ఆర్ బి.జి.ఎన్.ఆర్ కళాశాల కామర్స్ విభాగం తో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.మొహ్మద్ జాకిరుల్లా సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు .ఈ సందర్భంగా కళాశాలలో కోఆపరేటివ్ క్లబ్ ను సంయుక్తంగా ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు.ఇందులో భాగంగా సహకార చట్టాలు,తదితర అంశాలపై సర్టిఫికెట్ కోర్సు నిర్వహించడానికి దోహదపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సహకార విభాగం అధికారి గంగాధర్,కోఆపరేటివ్ సబ్ రిజిస్ట్రార్ శ్రీమతి ఉషశ్రీ,,వరంగల్ కోఆరేటివ్ విభాగ రిసోర్స్ పర్సన్ రాజయ్య, కామర్స్ విభాగాధిపతి డా.పి.సర్వేశ్వరరావు, విభాగ అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారుద.

# పాఠశాల అభివృద్ధికి దాతల సహకారం అభినందనీయం

**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి దాతలు గ్రామస్తుల సహకారం అభినందనీయమని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల అలుగునూరు ప్రధానోపాధ్యాయులు ఉప్పు నాగయ్య అన్నారు. విద్యార్థులకు శాస్త్రీయ దృక్పథం, విద్యార్థుల్లో సహకారం, బాధ్యత, సామాజిక నైపుణ్యాలను పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషించింది. చదువుతో పాటు ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి.గత నాలుగు సంవత్సరాలుగా ప్రస్తుత గ్రామ సర్పంచ్ కాస నరేందర్ యాదవ్ సహకారంతో విహారయాత్రలు చేపట్టామని తెలిపారు. ఈనెల 22 నాడు మౌంట్ ఒపేరా హైదరాబాదుకు వెళ్లడం జరిగిందని అన్నారు. పాఠశాల అభివృద్ధిలో భాగంగా పాశం పద్మ సోమయ్య ల కుమారుడు పాశం నరేష్ 10వేలు రూపాయలు అందజేశారని,అక్షర ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 మంది విద్యార్థులకు పౌచులు , పెన్నులు ,పెన్సిళ్లు స్కేలు పంపిణీ చేశామని తెలిపారు.అన్ని వేళల పాఠశాల అభివృద్ధికి సహకరిస్తున్న దాతలు గ్రామస్తులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నారబోయిన నాగేశ్వరరావు ,లింగాల శ్రీనివాస్, రేణుక మరియు పోడేటి సతీష్ పాల్గొన్నారు.



# బీసీలకు హామీలు అమలు చేయాలి: టీఆర్పీ డిమాండ్

- బీసీలకు న్యాయం చేయకపోతే ఆందోళనలు తీవ్రం
- 42% రిజర్వేషన్ అమలుపై టీఆర్పీ పోరాటం
- కామారెడ్డి హామీలపై కాంగ్రెస్‌ను నిలదీసిన టీఆర్పీ
- బీసీల హక్కుల కోసం జిల్లాలో నిరసన జ్వాల
- ప్రజా ధన దుర్వినియోగంపై విచారణకు డిమాండ్
- బీసీ సబ్ ప్లాన్‌కు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్
- హామీలు నెరవేర్చకపోతే ఉద్యమాలు మరింత ఉధృతి

**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మార్చి 23:** తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లాలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు తీన్మార్ మల్లన్న ఆదేశాల మేరకు జిల్లా నాయకులు నల్ల రిబ్బన్లు ధరించి, ప్లకార్డులతో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా టిఆర్పీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు నర్సింలు, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు నవాజ్ మాట్లాడుతూ... ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్‌లో బీసీలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలు చేస్తామని హామీ ఇచ్చి, రెండున్నర సంవత్సరాలు గడిచినా అమలు చేయకపోవడంపై తీవ్రంగా విమర్శించారు. 42 శాతం రిజర్వేషన్‌ను అమలు చేసి, రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చాలని కోరారు. అదేవిధంగా బీసీ సబ్ ప్లాన్ అమలు చేసి చట్టబద్ధత కల్పించాలని, ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్‌ను రద్దు



చేయాలని డిమాండ్ చేశారు. శాసన మండలి ఆమోదం లేకుండా ఖర్చు చేసిన ప్రజా ధనంపై విచారణ జరిపి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం బీసీలను మోసం చేస్తోందని ఆరోపిస్తూ, హామీలు అమలు చేయకపోతే రాబోయే రోజుల్లో మరింత తీవ్ర ఆందోళనలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెండింగ్లో ఉన్న పనులను పూర్తి చేయాలని ప్రజా వాణిలో జోనల్ కమిషనర్ మరియు జలమండలి కార్యాలయంలో అధికారులను కలిసిన మాజీ కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి..

**ఎల్బీనగర్ మార్చ్ 23 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** హయత్ నగర్ లోని ఆటోనగర్ సెక్షన్ హెచ్ఎం డబ్ల్యూ ఎస్ మరియు ఎస్ బి జలమండలి కార్యాలయం మరియు ఎల్.బి నగర్ ఎం ఎం సి జోనల్ కమిషనర్ కార్యాలయంలో ప్రజావాణిలో డివిజన్లోని టెండర్ పూర్తయి పెండింగ్లో ఉన్న భూగర్భ డ్రైనేజీ ఇన్నర్ లైన్ల పనులు మరయు వీరన్న గుట్టలో కొనసాగుతున్న సి సి రోడ్డు పనులతో పాటు ఇంకా మిగిలి ఉన్న రామాలయం పక్కన వీధులలో సి.సి రోడ్డు పనులను పూర్తి చేయాలని కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు మరియు కాలనీ మహిళలతో కలిసి మాజీ జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్,స్తానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి ప్రజావాణి కార్యక్రమంలో ఎమ్ ఎం సి ఎల్.బి నగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ కు మరియు హెచ్ఎం డబ్ల్యూ ఎ జలమండలి అధికారులు సిజిఎం నాగేందర్ కు, జిఎం మహేందర్ నాయక్ కు మరియు మేనేజర్లకు సంబంధిత అధికారులకు డివిజన్లో ఉన్న సమస్యలను క్షుణ్ణంగా వివరించి అది తొందరగా పరిష్కరించాలని కోరడంతో వారు సానుకూలంగా స్పందించడం జరిగింది. ఈ సందర్భంగా ఈరోజు బిజెపి తెలంగాణ రాష్ట్ర పార్టీ



ఇచ్చిన అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి నరసింహా రెడ్డి వెళ్తుండగా పోలీసులు ముందస్తు అరెస్టు చేయడంతో, కాలనీవాసుల సమస్యలను పరిష్కరించేందుకు వెళ్ళనివ్వగలరని పోలీసువారికి విజ్ఞప్తి చేయడంతో వారితో పాటు ప్రజావాణికి వెళ్లలని చెప్తే పోలీసులు వినకుండా గృహనిర్బంధనం చేయడంతో, స్వయంగా పోలీసులను మా వాహనంలో ఎక్కించుకొని హెచ్ ఎమ్ డబ్ల్యూ ఎస్ జలమండలి, ఎల్.బి నగర్ జోనల్ కమిషనర్ కార్యాలయానికి మరియు పలు సమస్యలపై కాలనీవాసులు ఇచ్చిన ఆహ్వానం వద్దకు కూడా పోలీసులను వెంట పెట్టుకొని మరి తీసుకెళ్లడం జరిగింది అన్నారు.

# భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయం

- రైతు సంఘం రాష్ట్ర నాయకులు నున్నా నాగేశ్వరరావు
- భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యమాలలో పని చేయాలి
- ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర నాయకులు ఎర్ర శ్రీనివాసరావు

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో):** భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) భారత ప్రజాతంత్ర యువజన సమైక్య (డివైఎఫ్ఐ) ఖమ్మం జిల్లా కమిటీల ఆధ్వర్యంలో ఖమ్మం నగర కేంద్రంలోని మంచి కంటి హాల్ లో స్వాతంత్ర సమరయోధులు భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవుల 95వ వర్ధంతి సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో హాజరైన నున్న నాగేశ్వరరావు ,ఎర్ర శ్రీనివాసరావులు మాట్లాడుతూ భగత్ సింగ్ స్ఫూర్తితో పోరాటాల్లో భాగస్వాములు కావాలని 23 సంవత్సరాల వయసులోనే దేశ స్వాతంత్రం కోసం ఉరి కంబాన్ని సైతం ముద్దాడిన యోధుడు భగత్ సింగ్ అని వారి వర్ధంతి సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి తల సేమియా పిల్లలకు రక్తాన్ని అందించడం మంచి విషయమని ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ జిల్లా కమిటీలను అభినందించారు. ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శిలు ప్రవీణ్, మధు లు మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటంలో ముఖ్య పాత్ర పోషించినటువంటి యోధులలో భగత్ సింగ్ చిరస్మరణీయుడని వారి వర్ధంతి సందర్భంగా తల సేమియా బాధితులకు రక్తాన్ని అందించాలని ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈ యొక్క శిబిరాన్ని ఏర్పాటు చేశామని ఈ శిబిరంలో పాల్గొని రక్తాన్ని అందించిన వారందరికీ జిల్లా కమిటీ తరఫున అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వంకాయల రాజు డివైఎఫ్ఐ ఖమ్మం డివిజన్ అధ్యక్షులు కూచిపూడి. నరేష్ డివైఎఫ్ఐ జిల్లా నాయకులు ప్రసాద్ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు సుశాంత్ నాయకులు నవీన్, విష్ణు రెడ్డి, సదానంద్ ప్రతాపనేని వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.





## బీజేపీ నేతల ముందస్తు అరెస్ట్ అక్రమం

**తుర్కయంజాల్, మార్చి 23:** రేవంత్ సర్కార్ అరాచక పాలనకు, రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ నేతల ముందస్తు అరెస్టులే నిదర్శనమని భారతీయ జనతాపార్టీ తుర్కయంజాల్ అధ్యక్షుడు ఎలిమినేటి నరసింహారెడ్డి ఆరోపించారు. బీజేపీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం నేపథ్యంలో నరసింహారెడ్డితో పాటు ఆ పార్టీ సీనియర్ నేతలు పొట్టి రాములు, తూళ్ల నర్సింహా గౌడ్, బచ్చిగళ్ల రమేష్, కొండ్రు పురుషోత్తం, నందగిరి సురేష్‌ను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసి, ఆదిభట్ల పీఎస్‌కు తరలించారు. ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న నేతలను ముందస్తు అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రాన్ని రేవంత్ సర్కార్ భ్రష్టుపట్టిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల బతుకులను ఆగం చేస్తూ... భావితరాల భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తున్నారని విమర్శించారు. తమ నేతలను ఇళ్ల వద్ద కాపుగాసి అరెస్టులు చేయడం దారుణమన్నారు. పోలీసులు అక్రమ అరెస్టులకు పాల్పడితే భయపడేది లేదన్నారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చేవరకు బీజేపీ పోరాటం ఆగదని హెచ్చరించారు. అరెస్టు చేసిన తమ నేతలను వెంటనే విడిచిపెట్టాలని నరసింహారెడ్డి డిమాండ్ చేశారు.

## కాలనీలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి


**తుర్కయంజాల్, మార్చి 23:** జీహెచ్‌ఎంసీ ఆదిభట్ల సర్కిల్ తుర్కయంజాల్ కమ్మగూడ పరిధిలోని న్యూసుభాష్ నగర్ కాలనీ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. కందాల జయేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల్లో అధ్యక్షుడిగా ఇరుపాక లక్ష్మారెడ్డి గెలుపొందారు. వీరోజు సూర్యనారాయణపై 9 ఓట్ల మెజార్టీతో లక్ష్మారెడ్డి జయకేతనం ఎగరవేశారు. ఉపాధ్యక్షుడిగా మాల వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా సతీష్ రెడ్డి, కోశాధికారిగా రౌతు రవీందర్ గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా శ్రీపాల్ రెడ్డి, గౌరవాధ్యక్షుడిగా జయేందర్ రెడ్డి ఎన్నికయ్యారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ కాలనీ అభివృద్ధికి తమవంతు కృషి చేస్తామన్నారు. శివాలయంతో పాటు అసోసియేషన్ భవన నిర్మాణానికి ప్రయత్నిస్తామన్నారు. ప్రాధాన్య క్రమంలో కాలనీ అభివృద్ధే ధ్యేయంగా నూతన కార్యవర్గం పనిచేస్తుందని తెలిపారు.



# గోపీనగర్ ఈద్గా భూమి ఆక్రమణదారులపై కఠిన చర్యలు తీసుకోవాలి

**జీహెచ్‌ఎంసీ ప్రజావాణిలో కమిషనర్, తహసీల్దార్ లకు వినతి... హిందూ-ముస్లిం కమిటీలు, ఎస్సీ/ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్త ఫిర్యాదు....**

**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :** శేరిలింగంపల్లి మండల పరిధిలోని గోపీనగర్ కాలనీలో గల ఈద్గా భూమిని అక్రమంగా ఆక్రమించుకోవాలని చూస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ మోతీ మసీద్ ఈద్గా కమిటీ మరియు జనచైతన్య ఎస్సీ/ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు అధికారులకు వినతిపత్రం సమర్పించారు. సోమవారం నిర్వహించిన జీహెచ్‌ఎంసీ ప్రజావాణి కార్యక్రమంలో కమిషనర్‌కు, అలాగే శేరిలింగంపల్లి మండల తహసీల్దార్ (డిప్యూటీ కలెక్టర్) కు వారు వేర్వేరుగా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ప్రతినిధులు మాట్లాడుతూ.. సర్వే నంబర్ 64/1 లో దశాబ్దాలుగా ముస్లిం కమ్యూనిటీ ఆధీనంలో ఉన్న ఈద్గా భూమిని కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈద్గా వెనుక భాగంలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నారని, దీనివల్ల స్థానిక నివాసితులకు ఇబ్బందులు కలగడమే కాకుండా శాంతిభద్రతల సమస్య తలెత్తే అవకాశం ఉందని బాపునగర్, గోపినగర్, నెహ్రూనగర్ కాలనీ వాసులు పేర్కొన్నారు. 1973 నుండి ఉన్న రికార్డుల ప్రకారం ఈ భూమి ఈద్గా ఆధీనంలో ఉందని, శాంతియుత వాతావరణాన్ని చెడగొట్టాలని చూస్తున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి. తక్షణమే అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన (స్థల పరిశీలన ) చేసి, కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలను నిలిపివేయాలి. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న ఆక్రమణల నుండి ఈద్గా స్థలాన్ని కాపాడాలి. ఈ కార్యక్రమంలో జనచైతన్య వెల్ఫేర్ అసోసియేషన్





అధ్యక్షుడు బాజర్ఘాట్ రమేష్, మోతీ మసీద్ కమిటీ అధ్యక్షులు మొహమ్మద్ అబ్దుల్ జాకీర్ అహ్మద్, నెహ్రూనగర్ నూరానీ మసీద్ అధ్యక్షులు గఫ్ఫార్, బాపునగర్ హనుమాన్ యూత్ అధ్యక్షులు రాజ్ కుమార్ ముదిరాజ్ మరియు బాపునగర్, గోపినగర్, నెహ్రూనగర్ కాలనీల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జనరల్ బాడీ సమావేశం లేకుండానే ఆరు గురు తొలిగింపు అక్రమమే..!

**మత్స్యశాఖ అధికారి సమక్షంలో సమావేశం**

**క్రైమ్ మిర్రర్ ఖమ్మం ప్రతినిధి :** నేలకొండపల్లి మండలం లోని బైరవునిపల్లి మత్స పారిశ్రామిక సహకార సంఘం లో ఆరుగురు సభ్యుల తొలిగింపు ఆక్రమమేనని సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. సోమవారం పంచాయతీ కార్యాలయంలో జిల్లా మత్యశాఖ అధికారి శివప్రసాద్ సమక్షంలో ప్రత్యేక సమావేశలకు నిర్వహించారు. సొసైటీలో నెలకొన్న పంచాయతీ పై క్షేత్ర స్థాయిలో గడువు కావాలని సభ్యులు కోరడంతో వారం రోజులలో సొసైటీ మొత్తం సమావేశం కావాలని కోరటంతో సోమవారం నిర్వహించారు . సొసైటీలో మొత్తం 26 మంది ఉండగా సమావేశం కు సొసైటీ పాలకవర్గం మొత్తం21 మంది సభ్యులు సమావేశంలో పాల్గొన్నారు . కాగా ఈ సమావేశంలో గతం లో అరుగురు సభ్యులను జనరల్ బాడీ సమావేశం నిర్వహించకుండానే ఏకపక్షంగా తొలగించారని తమకు సమాచారం లేకుండానే.. ఆరుగురు సభ్యులను తొలిగించారని. అరుగురు సభ్యులను తీసుకోవటం తమకు ఏలాంటి అభ్యంతరం లేదని తీర్మానించారు.



అదే విధంగా గతంలో సభ్యులకు చెల్లించాల్సిన బకాయిలు వెంటనే చెల్లించాలని తీర్మానించారు. పాలకవర్గం జనరల్ బాడీ సమావేశాలు నిర్వహించలేదని వారి పై చర్యలు తీసుకోవాలని తీర్మానించారు. ఈ సమావేశంలో జిల్లా మత్స్యశాఖాధికారి జీ శివప్రసాద్, సర్పంచ్ గుండవనేది లక్ష్మరావు, మత్స్యశాఖ అసిస్టెంట్ ప్రసాద్, పంచాయతీ కార్యవర్శి జీ.రవి, మత్స్యసోసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి సేవలను పొందాలి

**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్):** మండల పరిధిలోని దిర్శనపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం అన్నప్రాసన కార్యక్రమాన్ని సర్పంచ్ పాండవుల లింగయ్య నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. 0 నుంచి 6 సంవత్సరాల పిల్లలందరూ అంగన్‌వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అంగన్‌వాడీలో పౌష్టికాహారంతోపాటు ఆటపాటలతో ప్రీ స్కూల్ విద్య అందుతుందని తెలిపారు. తల్లిదండ్రులు ఆరు సంవత్సరాల లోపు పిల్లలందరినీ అంగన్వాడి కేంద్రాలకు పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ రేణుక, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# వేసవి లో నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు ముమ్మరం చేయాలి

- పైప్ లైన్ లీకేజీ లు రిపేర్ లపై వెంటనే స్పందించాలి.
- మునిసిపల్ చైర్మన్ కుసుమ వెంకట్ రత్నం బాబు, కమీషనర్ రమాదేవి.

**కోదాడ మాజీ 23 ( క్రైమ్ మిర్రర్):** కోదాడ పట్టణం లో వేసవి లో నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు ముమ్మరం చేయాలనీ కోదాడ మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమ వెంకట్ రత్నం బాబు అన్నారు. సోమ వారం కోదాడ మునిసిపల్ పరిధిలోని 21 వార్డు హుజూర్ నగర్ రహదారి పై పెట్రోల్ బంక్ ఎదురుగా మిషన్ భగీరథ మెయిన్ పైపు లైన్ మర్మమ్మత్తులను కమీషనర్ రమాదేవి, కౌన్సిలర్ కట్టే బోయిన జ్యోతి శ్రీనివాస్ తో కలిసి పరిశీలించారు.వేసవి లో నీటి సరఫరా సమస్యల పై మునిసిపల్ నీటి సరఫరా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు.పైప్ లైన్ లీకేజీ లు రిపేర్ లపై వెంటనే స్పందించాలన్నారు. నీటి ఎద్దడి తీవ్రంగా ఉండే వార్డు ల్లో



వాటర్ ట్యాంకర్ ల ద్వారా నీటిని సరఫరా చేయాలని కమిషనర్ కు ఆదేశించారు.నిరుపయోగంగా ఉన్న బోర్లు గుర్తించి మరమ్మత్తులు చేయాలన్నారు. పట్టణ ప్రజలు ఏ సమస్య ఉన్నా స్థానిక కౌన్సిలర్ ద్వారా తన దృష్టి కి తేవాలన్నారు. సమస్యలను ఎమ్మెల్యే పద్మావతి సహకారం తో పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తుంకోజు రంగా చారి ఉన్నారు.

# రోడ్డు ఆక్రమించి వ్యాపారాలు చేయొద్దు.

- కోదాడ ట్రాఫిక్ ఎస్ఐ అంజిరెడ్డి.
- కోదాడ పట్టణంలో ఆపరేషన్ రోప్

**కోదాడ మార్చి 23 ( క్రైమ్ మిర్రర్):** కోదాడ: జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ ఆదేశాల మేరకు కోదాడ పట్టణంలో ప్రజల, వాహనదారుల సౌకర్యార్థం సూర్యాపేట పట్టణంలో ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి "ఆపరేషన్ రోప్" కార్యక్రమం చేపట్టడం జరిగినదని కోదాడ పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ అంజిరెడ్డి అన్నారు. దీనిలో భాగంగా ఈరోజు కోదాడ పట్టణంలో పలు ప్రధాన రోడ్డు లలో ఉన్న ఆక్రమణలను మున్సిపాలిటీ అధికారులతో కలిసి తొలగించారు. అలాగే రోడ్డు పై ఉన్న మట్టి కుప్పలు, చెత్తను, రాళ్ళను తొలగించి రోడ్డు సక్రమంగా కనిపించేలా వినియోగించేలా చేశారు. ముఖ్య పట్టణాల్లో ట్రాఫిక్ సమస్యలను అధిగమించడానికి, ప్రజలకు, వాహనదారులకు ఇబ్బంది కలగకుండా, ప్రమాదాలు జరగకుండా చేయడం, ఆక్రమణలు, అనధికారిక పార్కింగ్ తొలగించడం, వాహనాలు క్రమపద్ధతిలో వెళ్లడం అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత కార్యక్రమంలో భాగంగా పట్టణాల్లో ఆపరేషన్ రోప్




స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని ఎస్పీ నరసింహ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు సూర్యాపేట ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో చర్యలు చేపట్టారు. ప్రజలు, వాహనదారులు, వ్యాపారులు సహకరించాలని ఎస్ఐ విజ్ఞప్తి చేశారు.

# ఆధునిక వ్యవసాయ పద్ధతులతో అధిక దిగుబడులు సాధించాలి

- జిల్లా కలెక్టర్ అంకిత్.



**భద్రాద్రి కొత్తగూడెం మార్చి 23 :** రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అనుసరించి పంటల దిగుబడులను గణనీయంగా పెంచుకోవాలని జిల్లా కలెక్టర్ అంకిత్ పిలుపునిచ్చారు. సోమవారం రామవరం కృషి విజ్ఞాన కేంద్రంలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) ఆధ్వర్యంలో నిర్వహించిన కిసాన్ మేళా మరియు వ్యవసాయ ప్రదర్శన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గాలికుంట వ్యాధి నివారణకు సంబంధించి నిర్వహిస్తున్న జాతీయ ఉచిత టీకాల కార్యక్రమంపై అవగాహన కల్పించే గోడపత్రికలను కలెక్టర్ ఆవిష్కరించారు. అనంతరం జెండా ఊపి టీకాల కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు. కిసాన్ మేళా సందర్భంగా వ్యవసాయం, కృషి విజ్ఞాన కేంద్రం, పశుసంవర్ధక రంగాలకు సంబంధించిన వివిధ స్టాళ్లను కలెక్టర్ ప్రారంభించి సమగ్రంగా పరిశీలించారు. రైతులకు అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతిక పద్ధతులు, నాణ్యమైన విత్తనాల వినియోగం, పంటల నిర్వహణ విధానాలు, వ్యవసాయ యంత్రాల వినియోగం, పంట రక్షణ చర్యలు, నీటి సంరక్షణ పద్ధతులపై ఏర్పాటు చేసిన ప్రదర్శనలను ఆసక్తిగా వీక్షించారు. ఈ సందర్భంగా రైతులతో ప్రత్యక్షంగా ముచ్చటించి వారి సమస్యలను తెలుసుకుని, సంబంధిత అధికారులకు తగిన సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మారుతున్న వాతావరణ పరిస్థితులు, అకాల వర్షాలు, వడగళ్ల వానలు వంటి సవాళ్లను దృష్టిలో ఉంచుకుని రైతులు శాస్త్రీయ మరియు ఆధునిక పద్ధతులను అనుసరించడం అత్యవసరమని పేర్కొన్నారు. వ్యవసాయ రంగంలో జరుగుతున్న సాంకేతిక మార్పులను రైతులు స్వీకరించి, ఆధునిక విధానాల ద్వారా ఖర్చులను తగ్గిస్తూ దిగుబడులను పెంచుకోవచ్చని సూచించారు. కృషి విజ్ఞాన కేంద్రం అందిస్తున్న శిక్షణలు, శాస్త్రవేత్తల సలహాలు, ప్రభుత్వ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పంట మార్పిడి విధానాలను అమలు చేయడం ద్వారా నేల సారాన్ని కాపాడుకోవడంతో పాటు పంటల ఉత్పత్తి పెరుగుతుందని తెలిపారు. అదేవిధంగా సంప్రదాయ వ్యవసాయంతో పాటు వాణిజ్య పంటల సాగు, మిశ్రమ పంటల విధానం, పశుసంవర్ధక రంగాన్ని అనుసంధానం చేసుకోవడం ద్వారా రైతుల ఆదాయం పెంపొందించుకోవచ్చని వివరించారు. ప్రజా పాలన 99 రోజుల ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ కిసాన్ మేళా నిర్వహించబడిందని, రైతులకు ఒకే వేదికపై ఆధునిక వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానం అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఈ మేళా ద్వారా రైతులు కొత్త పద్ధతులను నేర్చుకుని వాటిని తమ పొలాల్లో అమలు చేయాలని ఆకాంక్షించారు.



# మనోవికాస్ పాఠశాలలో భగత్ సింగ్ వర్ధంతి వేడుకలు

**మందమర్రి టౌన్ మార్చి 23 క్రైమ్ మిర్రర్:** మందమర్రి పట్టణంలోని మనోవికాస్ పాఠశాలలో మంగళవారం వర్ధంతిని మాజీ ఆర్మీ జవాన్ రాజేష్ పివ్ హాల్ రాణి పివ్ హాల్ దంపతులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల చిత్రపటాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూసెప్టెంబర్ 28, 1907న పంజాబ్‌లోని లియాల్‌పూర్ (ప్రస్తుత పాకిస్తాన్) లోని బంగా గ్రామంలో భగత్ సింగ్ జన్మించాడని అన్నారు. కిషన్ సింగ్, విద్యావతి దంపతుల కుమారుడు అని చిన్నప్పటి నుంచి దేశభక్తి నేపథ్యం ఉన్న భగత్ సింగ్ కుటుంబ (1907–1931) భారత స్వాతంత్ర్య సమరయోధుడు, అతివాద విప్లవకారుడు అని తెలిపారు.పంజాబ్‌లో జన్మించిన ఆయన, జలియన్ వాలాబాగ్ దుర్ఘటన చిన్న వయస్సులోనే భగత్ సింగ్‌ను తీవ్రంగా కలచివేసిందని గాంధీజీ సహాయ నిరాకరణోద్యమాన్ని విరమించుకున్నాక, విప్లవాత్మక మార్గం వైపు వెళ్లారని అన్నారు. హిందుస్థాన్ సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ స్థాపనలో కీలక పాత్ర పోషించారని వారు పేర్కొన్నారు. అసెంబ్లీ బాంబు దాడి బ్రిటిష్ చట్టాలను నిరసిస్తూ సెంట్రల్ లెజిస్లేటివ్ అసెంబ్లీలో బాంబులు విసిరారని జైలులో రాజకీయ ఖైదీల హక్కుల కోసం 116 రోజుల పాటు నిరాహారదీక్ష చేశారని తెలిపారు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా 'ఇంక్విలాబ్ జిందాబాద్' నినాదంతో యువతలో స్ఫూర్తి నింపారని లాహోర్ కుట్ర కేసులో పాల్గొని 1929లో అసెంబ్లీలో బాంబులు విసిరినందుకు, 23 ఏళ్ల వయస్సులోనే భగత్ సింగ్ ను రాజ్ గురు, సుఖ్‌దేవ్‌లతో కలిసి ఉరిశిక్ష మార్చి 23, 1931న లాహోర్ జైలులో ఉరితీసారని తెలిపారు.

# 141 బేటాలియన్ లో ఘనంగా పౌర కార్యాచరణ కార్యక్రమం..

**భద్రాద్రి కొత్తగూడెం మార్చి 23:** భద్రాచలం పట్టణం కూనవరం రోడ్డు లో గల 141 బేటాలియన్ లో పౌర కార్యాచరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం 141 బెటలియాన్ కమాండెంట్ రితేష్ ఠాకూర్ అధ్యక్షతన జరిగింది. పౌర కార్యచరణ కార్యక్రమంలో భాగంగా 2025-26 సంవత్సరానికి గాను వివిధ శిక్షణ కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. వీటిలో బేసిక్ కంప్యూటర్ కోర్సులు (డి సి ఏ /డేటా ఎంట్రీ ), డిప్లొమా ఇన్ డెస్క్ టాప్ పబ్లిషింగ్ (డీటీపీ ), మరియు జీఎస్టీ తో కూడిన ట్యాలీ అకౌంటింగ్ సాఫ్ట్వేర్ వంటివి ఉన్నాయి. కొవ్వొత్తుల తయారీ, అగరుబత్తి తయారీ, బార్ బెండింగ్ మరియు స్టీల్ ఫిక్సింగ్, డిటర్జెంట్ మరియు ఫినైల్ తయారీ మొదలైన వాటిలో శిక్షణ పొందారు. శిక్షణ పొందిన 42 మంది అభ్యర్థులకు 141 బెటాలియన్ కమాండెంట్ రితేష్ ఠాకూర్ చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా కమాండెంట్ రితేష్ ఠాకూర్ పాల్గొన్న వారందరి కృషిని అభినందించి, స్వావలంబన మరియు సామాజిక-ఆర్థిక అభివృద్ధి కోసం తాము పొందిన నైపుణ్యాలను ఉపయోగించుకోవాలని వారిని ప్రోత్సహించారు.



# మతోన్మాదాన్నికి వ్యతిరేకంగా యువత ఉద్యమించాలి

- సిపిఐ(ఎం) మండల కార్యదర్శి కె.వి.రామిరెడ్డి,
- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నాటి భాను ప్రసాద్

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో):** సామ్రాజ్య వాదానికి, మతోన్మాదానికి వ్యతిరేకంగా యువత ఐక్యంగా ఉద్యమించాలని సిపిఐ(ఎం) నేలకొండపల్లి మండల కార్యదర్శి కె.వి.రామిరెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కర్నాటి భానుప్రసాద్ పిలుపునిచ్చారు. సోమవారం భారత స్వాతంత్ర్య సమర యోధుడు, విప్లవ వీరుడు షాహిద్ భగత్ సింగ్ రాజగురు సుఖదేవుల 95 వ వర్ధంతిని సిపిఎం డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నెలకొండపల్లి పొట్టి శ్రీరాములు సెంటర్లో, సిపిఐ ఏఐవైఎ్ ఆధ్వర్యంలో స్థానిక సిపిఐ కార్యాలయం కర్నాటి కృష్ణయ్య భవనంలో వేరువేరుగా ఘనంగా నిర్వహించారు. తొలుత వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సిపిఎం డివైఎఫ్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో వారు మాట్లాడుతూ భగత్ సింగ్ కేవలం ఒక వ్యక్తి మాత్రమే కాదని సామ్రాజ్యవాదానికి, దోపిడి వ్యవస్థలకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప యోధుడు న్నారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా సామ్రాజ్యవాద శక్తులు తమ అధిపత్యాన్ని పెంచుకునే ప్రయత్నాలు చేస్తున్నాయన్నారు. కార్పొరేట్ శక్తులు తమ దోపిడీని ప్రజలపై ప్రారంభించిందని విమర్శించారు. దేశంలో పెరుగుతున్న మతోన్మాద శక్తులు ప్రజలను కులం మతాల పేరుతో విభజించి సామాజిక ఐక్యతను దెబ్బతీస్తున్నాయని అన్నారు. బిజెపి నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం దేశ ప్రయోజనాలను కార్పొరేట్ శక్తులకు తాకట్టు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశాంతరంగిక భద్రత, రక్షణకు విఘాతం కలిగించేలా



విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఆహ్వానించి దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పగిస్తున్నారని, భవిష్యత్ తరాలకు ఉపాధి అవకాశాలు లేకుండా మళ్లీ సామ్రాజ్యవాద కబంధహస్తాలకిందకి దేశాన్ని నెట్టివేస్తున్నారన్నారు. బ్రిటిష్ సామ్రాజ్యవాధాన్ని గడగడలాడించిన విప్లవ వీర కిశోరం భగత్ సింగ్ స్ఫూర్తితో బలమైన సామ్రాజ్యవాద వ్యతిరేక ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, ఏటుకూరి రామారావు, రచ్చ నర్సింహారావు, పగిడికత్తుల నాగేశ్వరరావు, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బొడ్డు మధు, మారుతి కొండలరావు, పెద్దిరాజు నరసయ్య, ఎడ్ల తిరుపతిరావు, కూరపాటి ప్రసాద్, దుగ్గి నరసింహారావు, అనాసాగరం సర్పంచ్ బొడ్డు రాంబాబు, గరికపాటి మధు, కోదండ రామారావు, దేగల హరి ప్రసాద్, పగడాల నాగేశ్వరరావు, కెవి చారి, తెల్లమేకల శేషబాబు, సిపిఐ మండల కార్యదర్శి మారిశెట్టి వేంకటేశ్వరరావు, ఏఐవైఎ్ జిల్లా సహాయ కార్యదర్శి మల్లెబోయిన ఉపేందర్, ఏఐవైఎ్ మండల కార్యదర్శి పాలపాటి అశోక్, సిపిఐ టౌన్ నాయకులు కాశబోయిన అయోధ్య, ఎస్ కే. సలాం, బి. మాధవరావు ఏఐవైఎ్ మండల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అమరులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల స్ఫూర్తిని వెలుగెత్తి చాటుదాం

- ఖమ్మం నగరంలో కాగడాల ప్రదర్శన

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో):** నిజమైన దేశభక్తులు షహీద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ 95వ వర్ధంతి సందర్భంగా స్థానిక ఖమ్మం నగరంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ మయూరి సెంటర్ మీదుగా పాత బస్టాండ్ వరకు కాగడాలతో ప్రదర్శన నిర్వహించారు ఈ సందర్భంగా పివైఎల్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ వి రాకేష్, పిడిఎస్యు జిల్లా అధ్యక్షుడు తిప్పారపు లక్ష్మణ్ పి ఓ డబ్ల్యు రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ శిరోమణి టి యు సి ఐ జిల్లా కార్యదర్శి జి రామయ్య ,అరుణోదయ జిల్లా అధ్యక్షుడు యోగానందం మాట్లాడుతూ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల స్ఫూర్తితో సామ్రాజ్యవాద అమెరికా యుద్ధోన్మాద చర్యలు నిరసిస్తూ, భారత్ అమెరికాతో చమురు వాణిజ్య ఒప్పందాన్ని వ్యతిరేకిస్తూ, ఇరాన్ పై అమెరికా- ఇజ్రాయెల్ దాడులను ఆపాలని, ప్రపంచ శాంతిని వెలుగెత్తి చాటుతూ ఐక్యంగా పోరాడాలన్నారు. విద్యా, ఉపాధి అవకాశాలు కల్పించడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని అన్నారు. ప్రతీయేటా 20 లక్షల ఉద్యోగాలు ఇస్తానని, ఐదేళ్లలో రెండు కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తానని ప్రగల్భాలు పలికిన నరేంద్ర మోడీ ప్రభుత్వ తీరును దుయ్యబట్టారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యా కమిషన్ సిఫారసులను పునః పరిశీలించాలని కోరారు. గంజాయి, డ్రగ్స్ నియంత్రించాలని కోరారు. నేటికీ భగత్ సింగ్, రాజ్ గురు,సుఖదేవ్ లు అమరులై 95 ఏండ్లు




కావొస్తుందనీ, నేటి వారి మార్గం అనుసరణీయమని అన్నారు. అమరుల స్ఫూర్తితో ప్రభుత్వ విద్యారంగా పరిరక్షణకై కొట్లాడాలన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పి వై ఎల్ జిల్లా కార్యదర్శి జిక్కుల భరత్ జిల్లా అధ్యక్షుడు జాటోత్ ప్రేమ్ సింగ్ పి ఓ డబ్ల్యు జిల్లా కార్యదర్శి ఆవుల మంగతాయి టి యు సి ఐ జిల్లా నాయకులు సిద్దె పుల్లయ్య ఆవుల అశోక్ కోయిల శ్రీనివాస్ పి వై ఎల్ నాయకులు ధరణి తోట రమేష్ ఉపేందర్ వెంకటేష్ పి ఓ డబ్ల్యు నాయకులు టి ఝాన్సీ, శోభ పిడిఎస్యు నాయకులు హరిచంద్ర ప్రసాద్ సురేష్ వినయ్ విష్ణు మహేష్ తదితరులు పాల్గొన్నారు

# ఈనెల 25 నుంచి శ్రీ సీతారామచంద్రస్వామి వారి బ్రహ్మోత్సవాలు

**చండూరు,క్రైమ్ మిర్రర్:** ఈనెల 25 నుంచి 28 వరకు చండూరులోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నారు. 25 స్వస్తివాచనం అంకురార్పణ 26న అగ్ని ప్రతిష్ట,గరుడాది హోమం తదితర కార్యక్రమాన్ని నిర్వహిస్తారు గరుడారోహణం( సంతానం కోరు దంపతులకు గరుడ ముద్ద ఇస్తారు) అనంతరం ఎదురుకోలు నిర్వహిస్తారు. 27న కళ్యాణ మహోత్సవం ఉంటుంది.అనంతరం అన్నదాన కార్యక్రమం ఉంటుంది. సాయంత్రం హనుమత్ వాహన సేవ, 28న నిత్య హోమం,బలిహరణ



పండిత సన్మానం తదితర కార్యక్రమాలు ఉంటాయి. ఆలయ మహా మండప నిర్మాణం జరుగుతున్నందున భక్తులు ధన రూపంలో గానీ వస్తూరూపంలో గాని సహకరించాలని స్థానాచార్యులు, వంశపారంపర్య అర్చకులు కోరుతున్నారు.

# బిఆర్ఎస్ నాయకుల మధ్య తోపులాట

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పార్టీ కార్యాలయంలో నాయకుల మధ్య తోపులాట....

**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్** :శేరిలింగంపల్లి సోమవారం బి ఆర్ ఎస్ పార్టీకి సంబంధించిన పార్టీ నాయకులు, కార్యకర్తలు శేరిలింగంపల్లి నియోజకవర్గం




సమస్యల గురించి చర్చించడానికి శేరిలింగంపల్లి నుండి పలు నాయకులు కూకట్పల్లి శాసనసభ్యులు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుని కలవడం జరిగింది. సమస్యల గురించి చర్చించడంలో సీనియర్ నాయకులు జూనియర్ నాయకులు మధ్య మనస్పర్ధలతో పార్టీ ఆఫీస్ నుండి బయటికి వచ్చాక మాట మాట పెరిగి అటు మారబోయిన రవి యాదవ్ కి ఇటు పొట్ల నరేందర్ యాదవ్ కి మధ్య ఘర్షణ జరిగి తోపులాట జరిగిందని స్పష్టంగా తెలుస్తుంది. వీరి ఇరువురిమధ్య గొడవలకు గల కారణాలు పార్టీ సమస్యల, లేకపోతే ఇంకేమైనా పర్సనల్ సమస్యలు ఉన్నాయా అని ఇటు ప్రజలు అటు నాయకులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అధిష్టాన వర్గం ఇరువురికి నచ్చజెప్పి పరిస్థితి అదుపు తప్పకుండా చూశారు.

# తెలంగాణ పబ్లిక్ స్కూల్ (టీపీఎస్)చండూరులో ఏర్పాటు చేయాలి:

- ముదిగొండ ఆంజనేయులు



**చండూరు,క్రైమ్ మిర్రర్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ విద్యాసంవత్సరం నుండి ఆధునిక వసతులతో ప్రారంభించబోయే తెలంగాణ పబ్లిక్ స్కూల్ (టీపీఎస్) చండూర్ లో ఏర్పాటు చేయాలని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు ముదిగొండ ఆంజనేయులు విజ్ఞప్తి చేశారు. ఈ బడులు ప్రీ-ప్రైమరీ నుండి 8వ తరగతి వరకు ప్రారంభమై, అనంతరం 9-12 తరగతులకు విస్తరిస్తాయని ఈ పాఠశాలల్లో ఏఐ బోధన, ఉచిత అల్పాహారం మరియు పూర్తి స్టూడెంట్ కిట్లు అందిస్తారని అన్నారు. మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు అన్ని అర్హతలు ఉన్నాయని, చండూర్ హైస్కూల్ ని ఆధునీకీకరించి టి పి యస్ గా ఏర్పాటు చేయాలన్నారు. నియోజకవర్గ పరిధిలోని మునుగోడు లో ఇంటిగ్రేటెడ్ స్కూల్, మర్రిగూడ నాంపల్లి లో మోడల్ స్కూల్, నారాయణపురం సర్వేల్ లో గురుకులం ఉన్నాయని, కేవలం చండూరు ప్రభుత్వవిద్యా పరంగా వెనుకబడి ఉన్నదని, కనీసం దీనినైనా ఇక్కడ ప్రారంభించాలని కోరారు. వీటి లక్ష్యం ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడం, ఈ పథకం కోసం రాష్ట్ర బడ్జెట్లో రూ. 500 కోట్లు కేటాయించారని, కేజీ-శ్ పీజీ (కిండర్ గార్టెన్ నుండి పోస్ట్ గ్రాడ్యుయేషన్) వరకు విద్యను అందించాలనేది ప్రధాన సంకల్పం కాబట్టి భారతీయ జనతా పార్టీ మున్సిపల్, మండల కమిటీల ఆధ్వర్యంలో టిపియస్ కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు భూతరాజు శ్రీహరి, బిజెపి జిల్లా నాయకులు అన్నెపర్తి యాదగిరి, వరికుప్పల గిరి, పార్టీ ప్రధాన కార్యదర్శులు ఆవుల అశోక్ యాదవ్, సోమ శంకర్, మండల ఉపాధ్యక్షులు జెట్టి యాదయ్య, మండల కార్యదర్శి దాసరి శంకర్, మున్సిపల్ నాయకులు మన్నెం ప్రవీణ్, దోటి శివ, భూతరాజు వేణు, మోర్చా అధ్యక్షులు పులిజాల రవీందర్, దోటి నరేష్, బూత్ అధ్యక్షులు నిమ్మల వెంకన్న, నాయకులు జక్కలి సందీప్ తదితరులు పాల్గొన్నారు.